




ఎస్‌పి కార్యాలయంలో ఆయుధ పూజ

ప్రజాశక్తి -నెల్లూరు :జిల్లా పోలీసు కార్యాలయంలో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత క్యాంప్ కార్యాలయం, తదితర చోట్ల ఎస్‌పి డాక్టర్ .కె. తిరుమలేశ్వర రెడ్డి కుటుంబ సమేతంగా ఆయుధపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు ఆయుధాలకు, పోలీసు వాహ నాలకు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుధ పూజ పురా తన కాలం నుంచి అనాదిగా ఆచరిస్తున్న కార్యక్రమం అని తెలిపారు. విజయ దశమి రోజున చెడుపై విజయానికి నాందిగా పూజా కార్య క్రమాలు నిర్వహిస్తారన్నారు. పోలీసు సిబ్బంది, అధికారులకు తీర్థ పసాదాలు అందజేశారు.


ఆయుధపూజలో పాల్గొన్న ఎస్‌పి దంపతులు

మాయ మాటలు చెప్పి

ఇళ్లు ఖాళీ చేయించారు..

- హామీలు అమలు చేయకుండా నట్టేట ముంచారు..
- ప్రభుత్వంపై పోర్టు నిర్వాసిత గ్రామస్తుల ఆగ్రహం
- సిఐటియు ప్రతినిధి బృందం ఎదుట సమస్యలు చెప్పుకుని ఆవేదన


గ్రామస్తుల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న సిఐటియు నేతలు

ప్రజాశక్తి -గుడ్లూరు : ప్రభుత్వాధికారులు మాయమాటలు చెప్పి తమ ఇళ్లు ఖాళీ చేయించారని, తర్వాత మొహం చాటేశారని పోర్టు నిర్వాసిత గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పోర్టు నిర్వాసిత గ్రామాలైన ఆవుల వారి పాలెం, మొండి వారి పాలెం, క ర్ల పాలెం గ్రామాల్లో మంగళవారం సిఐటియు ప్రతినిధి బందం పర్యటించింది. ఈ బృందంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి హెచ్. నరసింగరావు, జిల్లా నాయకులు జి.వెంకటేశ్వర్లు, పి. పెంచలయ్య, జి. వి. బి. కుమార్, హైకోర్టు అడ్వకేట్ యన్. కష్ణ మూర్తి, స్థానిక నాయకులు యన్.వెంకటేశ్వర్లు , యి. బ్రహ్మయ్య ఉన్నారు. పోర్టు వస్తె ఇంటికొక ఉద్యోగం, 3 ఏళ్లపాటు నెలకు బస్తా బియ్యం, రోజుకు మహిళలకు 350నగదు, మగ వారికి రూ. 450 ప్రత్యేక ప్యాకేజీ వంటి మాటలు నమ్మి భూములు వదులు కొన్నామని, ఇళ్లు ఖాళీ చేవామని, కానీ తమకు ఒరిగిందేమీ లేదని పోర్టు నిర్వాస గ్రామలోల్లోని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్యాకేజీ అన్నారని.. బస్తా బియ్యం ఇచ్చి దుమ్ము దులుపుకు న్నారన్నారు. ఉద్యోగం ఊసేలేదని, సముద్ర తీరంలో హాయిగా ఉండే వాళ్లం.. అడవుల్లోకి వచ్చి అనారోగ్య పాలైనామని భాదను వ్యక్తం చేశారు. సంవత్సరం రోజుల నుంచి వేటలేదు.. పనులు లేవు.. వాళ్లు ఇచ్చిన డబ్బుతో, మరి కొంత అప్పు చేసి ఇల్లు కట్టుకున్నామని, తాము ఎలా బతకాలని వాపోయారు.

2013 'అర్ అండ్‌అర్' ప్యాకేజీ అమలు చేయాలి

ఈ సందర్భంగా నరసింగరావు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ ఆవుల వారిపాలెం, మొండివారి పాలెం, కర్లపాలెం గ్రామస్తులు పోర్టు కోసం ఎంతో త్యాగం చేశారని కొనియాడారు. అంత త్యాగం చేసిన వారికీ ప్రభుత్వం మొండి చేయి చూపిందని విమర్శించారు. ఇది న్యాయమా? అని ఆయన ప్రశ్నించారు. ప్రజలను ఇబ్బందులు పెట్టి వారికి రావాల్సిన పరిహారం చెల్లించకుండా ప్రభుత్వానికి డబ్బు మిగలించి ఎవరిని ఉద్ధరించడానికి అని ప్రశ్నించారు. పోర్టు నిర్వాసితుల కోసమా? లేక అదానీ కోసమా? చెప్పాలని మండి పడ్డారు. ప్రభుత్వం వారికి ఇస్తామన్న ప్యాకేజీ, నెలకు రూ 15, 000 మూడేళ్లపాటు ఇవ్వాలని, ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ సాధన కోసం మూడు గ్రామాల వారు ఏకమై పోరాడాలని, నిర్వాసితులకు సిఐటియు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. 18 ఏళ్ల నిండిన వారు, ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరుగుతూ ఉన్నప్యాకేజీ రాలేదని, వెంటనే వారికి కూడా ప్యాకేజీ అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పి. పెంచలయ్య, జి విబి కుమార్.ఎన్ .వెంకటేశ్వర్లు ఇ బ్రహ్మయ్య, ఉపేంద్ర హైకోర్టు అడ్వకేట్ ఎన్ కష్ణ మూర్తి పాల్గొన్నారు.

ముగిసిన దసరా ఉత్సవాలు..


దసరా ఉత్సవాల్లో పాల్గొన్న జనం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

దసరా సందర్భంగా నెల్లూరు సిటీలో వివిధ ఆలయాలలో తొమ్మిది రోజులపాటు దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్టోన్ హౌస్ పేటలోని కన్యకా పరమేశ్వరి ఆలయం, రాజరాజేశ్వరి ఆలయం తదితర ఆలయాలలో అమ్మవారు తొమ్మిది రోజులు వివిధ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకోవడం కోసం భక్తులు బారులు తీరారు. అమ్మవారి మూలవిరాటును పురవీధుల్లో ఊరేగించారు. మంగళవారం చివరి రోజు కావడంతో ఆలయాలలో భక్తులు పోటెత్తారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు భోజన వసతిని ఏర్పాటు చేశారు.

27న అసంఘటిత రంగ కార్మికుల రాష్ట్ర సదస్సు



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి నెల్లూరు : అసంఘటిత రంగ కార్మికుల శ్రేయస్సు కోసం సమగ్ర చట్టం తేవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసంఘటిత రంగం కార్మికుల సమస్యలపై చర్చించేందుకు ఈ నెల 27న రాష్ట్ర స్థాయి సదస్సును నగరం లోని జెట్టి శేషా రెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సులో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ గపూర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమామహేశ్వరరావు పాల్గొంటారన్నారు. భవన నిర్మాణ కార్మికులు ,హమాలీలు, రోడ్డు మార్జిన్ కార్మికులు, ఆటో, మున్సిపల్ కార్మికులు ఇలా అనేక రంగాల కార్మికులు సమస్యల మీద ఈ సదస్సులో ప్రధానంగా చర్చ జరుగుతుందన్నారు. కార్మికుల వేతనాలు , న్యాయంగా ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలు సాధన కోసం నిర్వహించాల్సిన పోరా టాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సు మారు కోటి మంది అసంఘటి తరంగ కార్మికులు వివిధ రంగా ల్లో పని చేస్తున్నారని సిఐటి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్ కుమార్ తెలిపారు. జాతీయ ఉత్పత్తి జిడిపి లో 67 శాతం ఆదాయం ఆ కార్మికులు శ్రమ ద్వారా ప్రభుత్వానికి వస్తుందన్నారు. అటువంటి కార్మికులు తమ శేషజీవితాన్ని దయనీయంగా గడుపుతున్నా రని తెలిపారు. గత ఎన్నికల సమయంలో వైసిపి నేతలు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సమగ్ర శాసనం అసం ఘటిత కార్మికులు శ్రేయస్సు కోసం తీసుకొస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నా లు చేయలేదన్నారు. దేశంలో, రాష్ట్రం లో, జిల్లాలో అసంఘటిత రం గంలో పని చేస్తున్న కార్మికులు ఉత్పత్తిలో చాలా క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు తెలిపారు. అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు కార్మిక చట్టాలు అమలు కావడం లేదని సిపి ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు తెలిపారు. ప్రభుత్వం సమగ్ర చట్టాన్ని రూపొందించి అసంఘటిత రంగంలో కార్మికుల శ్రేయస్సుకు కషి చేయాల న్నారు. ఈ నేపథ్యంలో 27న నగరంలో జరిగే సదస్సుకు అ సంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

యుద్ధం వద్దు.. శాంతి కావాలి..

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు అమానుషం - రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు


రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

పాలస్తీనాపై ఇజ్రాయెల్ దురాక్రమణ దాడులు అమానుషమని, ఈ దాడులను వెంటనే నిలిపివేసి పాలస్తీనా స్వాతంత్ర్య సార్వభౌమత్వాన్ని గుర్తించాలని, యుద్ధం వద్దు..శాంతి కావాలని ప్రజాసంఘాలు పిలుపునిచ్చాయి. మంగళవారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య యుద్ధం' అన్న అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు ప్రజాసంఘాలు, వామపక్ష పార్టీల నాయకులు, ఆవాజ్ నాయకులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు సమన్వయ కర్తగా డాక్టర్ ఎస్కె కాలేషా వ్యవహరించారు. సదస్సులో పాల్గొన్న వక్తలు పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఆస్పత్రిపై దాడులకు పాల్పడటం అనేది యుద్ధ నేరం కిందికి వస్తుందన్నారు. ఐక్యరాజ్య సమితి తీర్మానాన్ని అనుసరించి పాలస్తీనాను స్వతంత్ర దేశంగా ప్రకటించాలన్నారు. ఈ దాడులకు అమెరికా మద్దతు ఇవ్వడం దారుణమన్నారు. దాడులపట్ల భారత దేశ ప్రభుత్వ వైఖరి ఏమిటి,, సభ్యసమాజంలో జీవనం సాగిస్తున్న ప్రజలుగా మనం ఏమి చేయాలనే అంశాలపై చర్చించారు. ఈ సదస్సులో జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు ఉదయభాస్కర్, ప్రధాన కార్యదర్శి కె.కృష్ణారెడ్డి,సిపిఎం సీనియర్ నాయకులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర రాజగోపాల్, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఎం.వి.చలపతి,కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు పరందామయ్య, జనవిజ్ఞాన వేదిక మాజీ జిల్లా కార్యదర్శి రాము,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు,కార్యదర్శి ఎం.పుల్లయ్య, న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు సాగర్, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రషీద్, రూరల్ కార్యదర్శి మీరా, పిపిసి వైద్యులు డాక్టర్ నాయక్ ఉన్నారు.


చెక్కు అందజేస్తున్న ఎంఎల్‌ఎ ఎం మహీధర్‌రెడ్డి

సిఎం సహాయ నిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణ వైసిపి కార్యాలయంలో మంగళవారం గుడ్లూరు మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బంక బ్రహ్మయ్యకు రూ 3.50 లక్షలు, కందుకూరు పట్టణానికి చెందిన గొర్రె పాటి తేజస్వి కి రూ 65 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను ఎంఎల్‌శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి పంపిణీ చేశారు. మహీధర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ వైద్యశాలల్లో చికిత్స పొందిన పలువురు పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. మధ్యతరగతి కుటుంబాలలో ఆరోగ్యపరమైన సమస్యలు వచ్చి ప్రాణాలు కాపాడుకునే క్రమంలో ఆర్థికంగా కోల ఎకోలేని వారిని ఆదుకోవాలని గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.



సినిమా టైటిల్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

సినిమా టైటిల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు :శ్రీ కళాధర ప్రొడక్షన్స్ 46 సినిమా బ్యానర్‌లో తీయబోతున్న నూతన సినిమా టైటిల్‌ను మలినేని లక్ష్మయ్య చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించాచరు. టైటిల్ 'రామంతపురం ప్రెసిడెంట్ అల్లుడు' అనేది చాలా అద్భుతంగా ఉందని మలినేని లక్ష్మయ్య మాట్లాడుతూ కొనియాడారు. ఈ సినిమాలో తను కూడా నటిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. చిత్ర నిర్మాత తోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విజయదశమి రోజు మా సినిమా టైటిల్‌ను లాంచ్ చేయడం చాలా సంతోషంగా ఉంద న్నారు. జస్టిస్ డైరెక్టర్ సల్మాన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నట్టు నిర్మాత తెలిపారు. ఈ చిత్రానికి కో-డైరెక్టర్ గా రాజు , మ్యూజిక్ డైరెక్టర్‌గా సల్మాన్ ఖాన్ చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి సిఎం చౌదరి, శిరోమణి, ఇస్సాక్, రవికుమార్, , మౌనేష్ ,సాజిద్ ,సిద్దయ్య ,వంశీ ,బాజి , రమణి దాస్, మధురమని కార్యక్రమలో పాల్గొన్నారు. డైరెక్టర్ సల్మాన్ మాట్లాడుతూ తీయబోతున్న సినిమాకి నూతన నటీనటులు కావాలని పేర్కొన్నారు ఆసక్తి ఉన్నవారు 9908 11 7056 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు :అంకమ్మ తల్లి ఆలయ రెండవ దశ నిర్మాణంలో భాగంగా అనివేటి మండపానికి శిలా పూజ సోమవారం వైభవంగా జరిగింది. అనివేటి మండల నిర్మాణానికి కీర్తిశేషులు పేటేటి వెంకట సుబ్బారావు జ్ఞాపకార్థం వారి భార్య రాజ్యలక్ష్మి కుమారుడు వెంకట కష్ణారావు కోడలు రజినీ రూ 25116లు విరాళాన్ని పేటేటి వెంకట కష్ణారావు తండ్రి జ్ఞాపకార్థం విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఎని మిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు. దివి లింగయ్య నాయుడు, చక్కా వెంకట కేశవరావు, అలవల మాధవరావు, పద్మనాభుని శ్రీను, కనిగిచర్ల శీను ఉన్నారు.

చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ

టిడిపి వినూత్న నిరసన


కందుకూరులో సైకో పోవాలి అనే ప్రతులను దహనం చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-కందుకూరు : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా జగనాసుర దహనం కార్యక్రమాన్ని కందుకూరు పట్టణంలోని గుర్రంవారి పాలెంలో సోమవారం రాత్రి నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సైకో పోవాలి.. అని రాసి ఉన్న కాపీలను దహనం చేశారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైసిపి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ నాయకుడు చంద్రబాబు గారిని అరెస్టు చేస్తే కనీసం నిరసన తెలిపే అవకాశం ఇవ్వకుండా జగన్మోహన్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వర రావు, పట్టణ ఉపాధ్యక్షుడు వడ్డెళ్ళ రవిచంద్ర, వార్డు అధ్యక్షుడు గుర్రం మాల్యాద్రి, వార్డు నాయకులు గుర్రం మల్లికార్జున, పూనాటి మాధవరావు, మల్లికార్జున, శ్రీకాంత్, తలపనేని నవీన్, గుర్రం మధుబాబు, పూనాటి సుబ్బారావు, గుర్రం నరసింహారావు, గుర్రం మనోహర్, పార్టీ నాయకులు షేక్ సలాం, ముచ్చు వేణు, గొంది నర్సింగరావు, భవనాసి వెంకటేశ్వర్లు, పసుపులేటి శ్రీను, కోటపూరి శ్రీను ఉన్నారు.

తోటపల్లిగూడూరు :నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ టిడిపి సోమవారం 'సైకో పోవాలి' పేరుతో నిరసన కార్యక్రమం చేపట్టింది. మండలంలోని నరుకూరు గ్రామంలో టిడిపి గ్రామ అధ్యక్షులు అరికాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిడిపి తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ కమిటీ సభ్యుల కొణతం రఘుబాబు పాల్గొన్నారు. మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. రానున్న ఎన్నికల్లో సైకో జగన్ ను ఇంటికి పంపించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా వున్నారని రఘుబాబు తెలిపారు. మాజీ ఎంపీటీసీ పాకం వెంకయ్య, నాసిన రవీంద్ర, బొచ్చు మణి, ముష్టిగుంట సుబ్రహ్మణ్యం, నాసిన విజయకుమార్, ఇనమాల శ్రీనివాసులు ఉన్నారు.

తోటపల్లిగూడూరు :అక్రమ కేసుల నుంచి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల కావాలని ఆకాంక్షిస్తూ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పూజలు చేశారు. విజయ దశిమి పర్వ దినాన్ని పురస్కరించుకొని తోటపల్లిగూడూరు మండలం సౌత్ ఆములూరు గ్రామంలోని ఆములూరమ్మ తల్లి ఆలయంలో టిడిపి అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజల్లో సోమిరెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యాంలా త్వరలో విడుదల అవుతారని సోమిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మాజీ మంత్రి చంద్రమోహన్ రెడ్డికి స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.


తోటపల్లి గూడూరులో..

శ్రీవారి ఆలయంలో ఎంఎల్‌సి శ్రీకాంత్


నారా భువనేశ్వరి వెంట ఉన్న ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్

ప్రజాశక్తి-కందుకూరు

నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి తో కలిసి మంగళవారం ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ శ్రీవారిని దర్శించుకున్నారు. టిడిడి వేద పండితులు తీర్థప్రసాదాలు, వేద ఆశీర్వచనం, స్వామి వారి శేష వస్త్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి శ్రీకాంత్ మాట్లాడుతూ తమ నేత చంద్రబాబు నాయుడుని కక్షపూరితంగా అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఈ నేపథ్యంలో నిజం గెలవాలి అనే కార్యక్రమం నారా భువనేశ్వరి చేపట్టిన సందర్భంగా తిరుమల వచ్చినట్లు తెలిపారు. చంద్రబాబుకు వస్తున్న జనాదరణను చూసి ఓర్వలేక అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఎప్పటికైనా నిజం గెలుస్తుందని, చంద్రబాబు నాయుడు తిరిగి జైలు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని శ్రీకాంత్ ఆశాభావం వ్యక్తం చేశారు. నారా భువనేశ్వరి వెంట టిడిపి రాష్ట్ర స్థాయి నేతలు ఉన్నారు.


నారాయణకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

అభివృద్ధికి బాటలు వేస్తాం..

మాజీ మంత్రి పొంగూరు నారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ.. అభివద్ధికి బాటలు వేస్తామని దీంతో యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు స్టోన్ హౌస్ పేట లోని కన్యకా పరమేశ్వరి అమ్మవారిని, కోదండ రామాపురం, బాబు గిరిజన కాలనీలోని శ్రీ మహాలక్ష్మి ఆలయాలను మంగళవారం ఆయన దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు, దీవెనలతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. న్యాయస్థానాలపై నమ్మకం ఉందని త్వరలోనే నిజాయతీగా నారా చంద్రబాబు నాయుడు బయటకు వస్తారనే ఆశాభవం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వంలో అభివద్ధి ఎక్కడ కనిపించడం లేదన్నారు. దీంతో యువతకు ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో పక్కదారి పట్టే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా మాట్లాడే స్వేచ్ఛ కూడా లేదని మాట్లాడితే కేసులు నమోదు చేస్తున్నారన్నారు. రాబోవు 2024 ఎన్నికల్లో టిడిపి విజయ ఢంకా మోగడం తథ్యమన్నారు. కార్యక్రమంలో టిడిపి నేతలు తాళ్లపాక రమేష్ రెడ్డి, ప్రవీణ్, అనురాధ, విజేత రెడ్డి, కపిర నరసింహులు, రేవతి ఉన్నారు.


సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్న దృశ్యం

వైభవంగా పారువేట

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు గ్రామ దేవత శ్రీ అంకమ్మ తల్లి ఆలయం జీర్ణోదరణ జరిగిన తర్వాత మొదటిసారిగా మంగళవారం విజయదశమి సందర్భంగా పారువటు వైభవంగా జరిగింది. ఈ కారక్రమంలో వేలాదిగా పాల్గొని అమ్మవారిని దర్శిం చుకున్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సత్యహరిచంద్ర నాటకం, కోలాటం, కూచిపూడి నాట్యం, సాంస్కతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. డిఎస్‌పి రామచంద్ర ఆధ్వర్యంలో సిఐ పర్యవేక్షణలో ఎస్‌ఐ హనీఫ్ పోలీసు సిబ్బందితో కలిసి భక్తులకు ఎటువంటి ఇబ్బంది జరగకుండా పోలీసు వారు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. డిఎస్పి రామచంద్ర అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కందుకూరు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ జరిగింది. ఆలయ ఈవో కష్ణవేణి దగ్గరుండి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.



బాధితులతో మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకులు

దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-దగదర్తి

మండలంలోని చెన్నూరు పంచాయతీ సిద్ధారెడ్డి పాలెం గ్రామంలోని గిరిజన కుటుంబం లోని వడిత్య నాగేశ్వరావు నాయక్, భూక్య వెంకటరమణ నాయక్‌లపై గ్రామంలోని పెత్తందారులు అమానుషంగా దాడి చేసిన ఘటనపై కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ఏపిగిరిజన సంఘం నాయకులు ఆ గ్రామానికి వెళ్లి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు, దినారి ప్రభాకర్‌లు మాట్లాడుతూ గ్రామ సర్పంచి భర్తగా గ్రామంలో మంచి పనులు చేయడం చూసి ఓర్చుకోలేక పెత్తందారులు సర్పంచి భర్తపై, ఆమెతండ్రి పై ,పథకం ప్రకారం కత్తులు,రాడ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచి హత్య చేయాలని చూడడం దుర్మార్గమన్నారు. నిందితులపై అట్రాసిటీ కేసు నమోదు చేయడంతోపాటు హత్యాయత్నం కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు నేలపాటి రఘురామయ్య, డాక్టర్ శీను నాయక్, విజయ్ కుమార్, కష్ణారెడ్డి, విద్యాచరణ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వస్త్రదానం



ప్రజాశక్తి-కావలి : దసరా, తన కుమార్తె 'సహస్ర' జన్మదినాన్ని పురస్కరించుకుని కావలి ఆర్‌టిసి డిపోలో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులకు డిపో మేనేజర్ వస్త్రాలను దానం చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ, కావలి డిపోలో 25 మంది పొరుగు సేవల కార్మికులు బస్టాండ్, గ్యారేజీలను శుభ్రపరిచడం, బస్సులు కడగడం తదితర పనులు చేస్తుంటారని, వారికీ దసరా, తన కుమార్తె 'సహస్ర' జన్మదినం సందర్భంగా చీరలు, పంచలు, తువ్వాళ్ళు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఎం కుమారుడు వెంకట సాయి చరణ్, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్), ఎస్.కె.ఖాజా మొహిద్దీన్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పెళ్లికి ఆర్థికసాయం



ప్రజాశక్తి-కావలి : పట్టణానికి చెందిన పేద ఆర్యవైశ్యుడు పొన్నూరు శేషగిరి కుమార్తె లక్ష్మి అనూష వివాహానికి ఖర్చుల నిమిత్తం కొంతమంది ఆర్యవైశ్య ప్రముఖులు పెళ్లి కుమార్తె తల్లిదండ్రులకు రూ.25 వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్తతో పాటుగా తిరివిది ప్రసాద్, కనుమర్లపూడి నారాయణ, మామిడి రామకృష్ణ, చీదెల కిషోర్ గుప్తా, పాదర్తి నాగరాజు, పొన్నూరు శ్రీనివాసులు, పబ్బతివెంకట సత్యనారాయణ, గాదంశెట్టి మధుసూదన్ రావు, నల్లూరు రమేష్, పెట్టగాని రమేష్ బాబు, ఒరుగంటి రామకృష్ణ, ఒరుగంటి సురేష్ బాబు, దంతంశెట్టి సుబ్రహ్మణ్యం, ఏల్చూరి వెంకటరవికుమార్, గొల్ల వెంకట సుధాకర్, సహకరించిన వెలుగూరి వెంకట ఈశ్వర్, నవీన్ కుమార్, పెసల వెంకటేశ్వర్లు, గుంట్ల చంగల్ రావు సహకరించారు.

వైసిపి నేత ఓబుల్‌రెడ్డికి మాతృవియోగం



ప్రజాశక్తి- ఉదయగిరి : వైసిపి మండల అధ్యక్షులు గానుగపెంట ఓబుల్ రెడ్డి తల్లి గానుగపెంట సుబ్బమ్మ (90) మంగళవారం మృతి చెందింది. ఈ మేరకు జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు, ఎపి ఎంఆర్‌పిఎస్ వైసిపి నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి తల్లి మృతదేహాన్ని జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు పలువురు నాయకులు సందర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి ఘన నివాళులర్పించారు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు సమీప బంధువులు స్వగ్రామైన గానుగపెంట పల్లికి చేరుకొని భౌతిక ఖాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మాజీ జెడ్‌పిటిసి ఉప్పుటూరి హరి, ఇత్తడి రమణయ్య, ఎపి ఎంఆర్‌పిఎస్ నాయకులు నల్లిపోగు ప్రసాద్, కిషోర్ మనీష్, ప్రకాష్, వివిధ పార్టీ నాయకులు స్వచ్ఛంద సంస్థ అధినేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-ఉదయగిరి



మేకపాటి రాజమోహన్ రెడ్డి, మేకపాటి రాజగోపాల్ రెడ్డి దగ్గర ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని అందరం ఐక్యతతో నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో తీసుకొచ్చుకుందామని మండల సర్పంచ్ సంఘం అధ్యక్షులు, శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం నాయకులకు, కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజన్న భక్తులు జగనన్న సైనికులు 2024 జరగబోయే ఎన్నికలలో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఉదయగిరి ఎంఎల్‌ఎగా మేకపాటి రాజగోపాల్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గ్రామ, పంచాయతీ, మండల స్థాయిలో కొన్ని విభేదాలు, మనస్పర్థలు ఉన్నా అవి అన్నీ పక్కన పెట్టి అందరం కలసికట్టుగా మన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసి 40 వేల ఓట్లతో గెలిపించుకుందామన్నారు.



యోగా పోటీల్లో 'అవెన్యూస్' ప్రతిభ

ప్రజాశక్తి-నెల్లూరు

తమిళనాడు రాష్ట్రంలో జరిగిన సిబిఎస్ఇ సౌత్‌జోన్ -1 యోగా పోటీల్లో అవెన్యూస్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనపరిచారు. 20, 21 తేదీల్లో తమిళనాడులోని విల్వాకులంలో జరిగిన సిబిఎస్ఇ సౌత్‌జోన్ యోగా పోటీల్లో అండర్ -14 విభాగంలో అవెన్యూస్ విద్యార్థులు కూడా పాల్గొన్నారు. ఈ పోటీల్లో మన రాష్ట్ర విద్యార్థులతో పాటు తెలంగాణ, పాండిచ్చేరి, అండమాన్ అండ్ నికోబార్ రాష్ట్రానికి సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 420 స్కూళ్ల నుండి 3156 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో అవెన్యూస్ స్కూల్ విద్యార్థులు 4వ స్థానంలో నిలబడి విజయకేతనం ఎగురవేశారు. అడుగడుగునా తమ సహాయ సహకారాలను అందించి ప్రోత్సహిస్తున్న అవిన్యూస్ స్కూల్ యాజమాన్యానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అవెన్యూస్ స్కూల్ యాజమాన్యానికి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఇంత గొప్ప స్థానానికి విద్యార్థులు చేరుకోవడానికి శిక్షణ ఇచ్చి ముందుకు తీసుకువెళుతున్న యోగా ట్రైనరు శ్రీమతి పద్మావతికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు. స్కూల్ కరస్పాండెంట్ పెనుబల్లి కృష్ణ చైతన్య, అకడమిక్ డీన్ కళా కృష్ణ స్వామి, ప్రిన్సిపాల్ నీరా ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ సురేష్‌కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

300 మందికి అన్నదానం



ప్రజాశక్తి-కావలి : కావలి టౌన్ ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఉప్పాల మహేష్ ఆధ్వర్యంలో సోమవారం ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో రెబల్ స్టార్ ప్రభాస్ 44వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత సినిమా థియేటర్ దగ్గర భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. బాణాసంచా కాల్చి తన అభిమాన హీరో ప్రభాస్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా జరిపారు. అనంతరం కావలి ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు పంచిపెట్టి హాస్పిటల్ ప్రాంగణంలో ఉన్న సుమారు 300 మందికి పైగా పేద ప్రజలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పాన్ ఇండియా స్టార్ "ప్రభాస్" ఫ్యాన్స్ కావలి టౌన్ అధ్యక్షుడు ఉప్పాల మహేష్ మాట్లాడుతూ భారతదేశ సినిమా స్టామినాను ప్రపంచ దేశాల్లో నిలబెట్టిన ఏకైక హీరో రెబల్ స్టార్ ప్రభాస్ అని కొనియాడారు. కార్యక్రమంలో ప్రభాస్ అభిమానులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

యువ క్రీడాకారులకు ఆటల, కుస్తీ పోటీల వల్ల శారీరక ఎదుగుదల ఉంటుందని, అందువల్ల చదువులో కూడా ముందంజలో ఉంటారని 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని జగన్నాథరావుపేటలో ది కింగ్స్ మార్షల్ ఆర్ట్స్ కోచ్ రాంబాబు ఆధ్వర్యంలో గ్రాప్లింగ్, రెజ్లింగ్ (కుస్తీ) నూతన శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాలలో కుస్తీ పోటీలు సాంప్రదాయ పద్ధతుల్లో మట్టిలో కుస్తీ పోటీలు నిర్వహించే వారన్నారు. ఆ కుస్తీ పోటీలలో రాణిస్తే గ్రామంలో ఒక ప్రత్యేకమైన గౌరవం ఉండేదని, ఆ గౌరవం కోసం యువత సైతం పెద్ద ఎత్తున పాల్గొని తమ కండ బలాన్ని చూపించి ఎలాంటి ఆయుధాలు లేకుండా ఆయుధాలు ఉపయోగించకుండా కేవలం



ప్రశంసాపత్రం అందజేస్తున్న దృశ్యం


కండబలం, బుద్ధిబలంతో ఎదుటి వారిపై శిక్షణ పొందిన వస్తాదులు విజయం సాధించే వాళ్లు అన్నారు. అటు కండబలం, ఇటు బుద్ధిబలం రెండింటినీ ఉపయోగించేవారే ఎక్కువ విజయాలు సాధిస్తారని తెలిపారు. అలాంటి పోటీలు కనుమరుగవుతున్న నేపథ్యంలో ఆత్మకూరు పట్టణంలో 2020లో కోచ్ రాంబాబు ఇద్దరు విద్యార్థులతో మొదలుపెట్టి ఇవాళ 23మందికి శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ పోటీలు నిర్వహించుకునేందుకు సరైన స్థలం లేక ఇబ్బంది పడ్డారని తెలిపారు. జెఆర్‌పేటలోని శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం ఈ ప్రాంత వాసులకు మంచి అవకాశమన్నారు. కోచ్ రాంబాబు మాట్లాడుతూ తమ శిక్షణ కేంద్రంలో గ్రాప్లింగ్ రెజ్లింగ్ (కుస్తీ), కరాటే, షావలింగ్ కుంగ్‌ఫూ, యోగ, అన్ని రకాల డాన్స్ శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. ఉదయం 5గంటల నుండి 9గంటల వరకు శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అలాగే వినాయక స్వీట్స్ అధినేత సుబ్బరాజు ఈ శిక్షణ కేంద్రానికి వెన్నంటే ఉండి ఆయన సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. అనంతరం జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించిన వారికి సూరా భాస్కర్‌రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు.



చిన్నారులకు ఎంఎల్‌ఎ చేయూత

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని మినగల్లు గ్రామ ఎస్‌సి కాలనీకి చెందిన సూరిపోగు వెంకటేష్ - వెంకట రత్నమ్మలు గత కొద్ది రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందారు. దాంతో చిన్నారులు అనుశ్రీ, వర్ధన్‌లు తల్లిదండ్రులను కోల్పోయి వాళ్ల నాన్నమ్మ సూరిపోగు ఆదిలక్ష్మి దగ్గర ఉంటున్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల పరిస్థితిని స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధుల ద్వారా తెలుసుకున్న ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మంగళవారం నెల్లూరు క్యాంపు కార్యాలయంలో ఆ చిన్నారులకు రూ.40వేలు ఆర్థికసాయం అందజేసి చెక్కును వారి నాన్నమ్మకు అందజేసి మరోమారు తన దాతృత్వాన్ని చాటుకున్నారు.



చైతన్య రథాన్ని ప్రారంభిస్తున్న దగ్గుమాటి కృష్ణారెడ్డి

యువగళం చైతన్యరథం ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

టిడిపి విభిన్నప్రతిభావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండవ వెంకట్రావు తన స్వశక్తితో తయారు చేసుకున్న చైతన్య రథాన్ని మంగళవారం టిడిపి నాయకులు దగ్గుమాటి వెంకటకృష్ణా రెడ్డి ప్రారంభించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం ప్రచారం చేసేందుకు మండవ వెంకట్రావు ప్రచారం చైతన్య రథాన్ని తయారు చేసుకోవడం అభినందనీయమని డి.వి.కృష్ణా రెడ్డి పేర్కొన్నారు. వికలాంగుడైనా, మండవ వెంకటరావు టిడిపి గెలుపు కోసం కృషి చేయడాన్ని తాను స్వాగతిస్తున్నానని అయన వ్యాఖ్యానించారు.



నాగరాజును సత్కరిస్తున్న మహిళలు

నాగరాజుకు సత్కారం

ప్రజాశక్తి-కావలి

కావలిలో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ మీడియా రంగంలో తనదైన శైలిలో దూసుకుపోతున్న పాదర్తి నాగరాజును మహిళలు ఘనంగా సత్కరించారు. ఆయన చేసిన సేవలను గుర్తించి హైదరాబాద్ చెందిన హోప్ థియోలోజికల్ యూనివర్సిటీ ఆఫ్ యుఎస్ఎ సంస్థ డాక్టరేట్ అవార్డ్ ప్రదానం చేయడంతో సోమవారం "వాసవి వనిత క్లబ్ లెజెండ్స్" మహిళలు స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి వనిత క్లబ్ లెజెండ్స్ ఆధ్వర్యంలో ముందుగా వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం నాగరాజును శాలువాలతో సత్కరించి, పర్యావరణాన్ని రక్షించే మొక్కను బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు అనుమాల శెట్టికామాక్షి మాట్లాడుతూ ఈ డాక్టరేట్ అవార్డు గ్రహీత నాగరాజు అన్నకి ప్రత్యేకంగా ఈ విజయదశమి పండుగ రోజున శుభాకాంక్షలు తెలియజేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. సమాజంపై నైతిక విలువలు తెలిసిన వ్యక్తిగా, 10 మందికి సహాయపడే వ్యక్తిగా, వివిధ రంగాలలో పలు రకాలుగా సేవలు చేసినందుకు ఈ అవార్డు రావడం, కావలిలో తమ ఆర్య వైశ్యుడైన నాగరాజు అన్నకు ఈ డాక్టరేట్ అవార్డ్ రావడం చాలా సంతోషకరమని కొనియాడారు. ఇలానే మరిన్ని సేవలు చేస్తూ సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తిగా ఎదగాలని ఇంకా ఉన్నత స్థాయిలో చూడాలని కోరుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమంలో వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు అనూమాలశెట్టి కామాక్షి, కార్యదర్శి ఇన్నమూరి హేమలత, పెండ్యాల జ్వాల కుమారి, దుగ్గి శెట్టి హేమలత, అమర కామాక్షి, బోగ్గవరపు శ్రీలక్ష్మి, మాట్టా పార్వతి, పానుగంటి సులోచన, లెజెండ్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరాచక పాలన పోవాలని పత్రాలు దగ్ధం



మర్రిపాడులో...

ప్రజాశక్తి-మర్రిపాడు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపుమేరకు చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ టిడిపి నాయకులు మర్రిపాడులో జగనాసుర దహనం కార్యక్రమంలో భాగంగా అరాచక, విధ్వంసక పాలన సాగిస్తున్న సైకో జగనాసురుడి పీడ పోవాలని, సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేస్తూ సైకో పోవాలి అని రాసి ఉన్న పత్రాలను మంగళవారం దహనం చేశారు. అనంతరం మండల పార్టీ నాయకులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు మాట్లాడుతూ ముందు చూపున్న విజన్ కలిగిన చంద్రబాబు నాయుడును వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్టును ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలు ఖండించి నిరసనలు చేపడుతూనే ఉన్నారన్నారు. ఎందరో విద్యార్థులకు ఐటిలో శిక్షణ ఇచ్చి వారు ఉన్నత స్థానాలలో ఉండేందుకు అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తని, అటువంటి నాయకుడిని అక్రమ అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు సరైన గుణపాఠం చెబుతారన్నారు. రాష్ట్రం అంధకారంలో ఉందని వైసిపి ప్రభుత్వాన్ని అడ్డుకొని రాష్ట్రాన్ని కాపాడేందుకు టిడిపి, జనసేన పార్టీలు కలసి ప్రణాళికలు రూపొందించడం శుభపరిణామమన్నారు. ఇరు పార్టీలు నవంబరు నుండి పలు కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. భవిష్యత్తు తరాలకు రాష్ట్రానికి చంద్రబాబు అవసరమని, రాబోవు ఎన్నికల్లో టిడిపి జనసేన విజయానికి సహకరించాలని కోరారు. సమాచారం అందుకున్న పోలీసులు జగనాసుర దహనం కార్యక్రమంలో పాల్గొన్న వారిని స్టేషన్‌కు తరలించి అనంతరం విడిపించారు. కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు శాఖమూరి నారాయణ, ఆరికట్ల పుల్లయ్య, గంగినేని శ్రీనివాసులునాయుడు, మద్దిపాటి శ్రీనివాసులు నాయుడు, శాఖాపురం సురేష్, ఆరికట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర టిడిపి పిలుపునిచ్చిన "జగనాసుర దహనం" కార్యక్రమాన్ని సోమవారం రాత్రి కావలి పట్టణ తెలుగుదేశం శ్రేణులు చేపట్టారు. కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడును నెల్లూరులోని వారి స్వగృహంలో నిర్బంధించడంతో ఆయన ఆదేశాల మేరకు పట్టణంలో పార్టీ నేతల సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ కార్యాలయం వద్దకు పోలీసులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు "అక్రమ అరెస్టు చేసిన బాబు గారిని వెంటనే విడుదల చేయాలి". "సైకో పోవాలి సైకిల్ రావాలి" అంటూ నినాదాలు చేశారు. అదేవిధంగా పలుచోట్ల "జగనాసుర దహనం" కార్యక్రమాన్ని శాంతియుతంగా పార్టీ శ్రేణులు, ప్రజలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జ్యోతి బాబురావు, బొట్లగుంట శ్రీహరి నాయుడు, అక్కిలిగుంట సూర్యప్రకాష్ రావు, పోతుగంటి శ్రీకాంత్, గోసురవి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



కావలిలో...

మహాసభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-దగదర్తి

ఎస్‌సి రిజర్వేషన్లు వర్గీకరణ లక్ష్యసాధన కోసం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 7న హైదరాబాద్‌లో జరగబోయే మాదిగల విశ్వరూపం మహాసభకు లక్షలాదిగా తరలిరావాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు పిలుపునిచ్చారు. అందులో భాగంగా మంగళవారం మండలంలోని దగదర్తి, తురిమెర్ల, దక్షిణమిట్ట, ఉప్పలపాడు, పెద పుత్తేడు, చౌటపుత్తేడు, తడకలూరు, దామవరం, అనంతవరం, ఉలవపాళ్లలోని అన్ని గ్రామాలలో ఇంటింటికి తిరిగి కరపత్రం ద్వారా ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా గౌరవ అధ్యక్షులు గోచుపాతల వెంకటేశ్వర్లు మాదిగ, కావలి నియోజకవర్గ ఎంఎస్‌పి కన్వీనర్ అఖిల గుంట యేసురత్నం మాదిగ, నియోజకవర్గ కో కన్వీనర్ కత్తి శివ మాదిగ, కోకన్వీనర్ ఏసుపొగు జయరాజ్ మాదిగ, వీరితోపాటు స్థానిక ఎంఆర్‌పిఎస్ నాయకులు మంద సునీల్, తక్కెర వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

ముస్లిం నేతలు హర్షం..

ప్రజాశక్తి-ఉదయగిరి

రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ ఛైర్మన్‌గా ఖాదర్ బాషాకు మరోసారి అవకాశం రావడంపై ముస్లిం నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా డిసిఎంఎస్ డైరెక్టర్ ఖిల్జీ సలీం మాట్లాడుతూ ఖాదర్‌బాషాపై నమ్మకం ఉంచి రెండోసారి పదవి కొనసాగించడంపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జిల్లా వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ యస్థాని, ఉప సర్పంచ్ ముర్తుజా హుస్సేన్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ఇంతగా పాటుపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని 2024లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు రాష్ట్ర ప్రజలతో పాటు ముస్లిం మైనార్టీలపై అధిక బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు శ్రీనివాసులు రెడ్డి, ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

ఉచిత గ్యాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-జలదంకి

కేంద్ర ప్రభుత్వం నిరుపేద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ అందించాలనే ఉద్దేశంతో ఉజ్వల పథకం ప్రవేశపెట్టిందని జలదంకీలోని శ్రీ మాలకొండ స్వామి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ అధినేత పులిగుంట మహేష్ రెడ్డి తెలిపారు. గ్యాస్ కనెక్షన్ లేని మహిళలు వారి ఆధార్ కార్డును గ్యాస్ ఏజెన్సీ 9493308094 నెంబర్‌కు వాట్సప్ ద్వారా పంపాలన్నారు. కొత్తగా సపరేషన్ రేషన్ కార్డు తీసుకుని గ్యాస్ కనెక్షన్ లేనివారికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్ ఇస్తామన్నారు. ఈ పథకంలో గ్యాస్ కనెక్షన్ తీసుకున్న వారికి గ్యాస్ బుకింగ్ చేసుకున్న ప్రతిసారి అదనపు సబ్సిడీ డబ్బులు మరిన్ని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఉచిత రాయితీలు వర్తిస్తాయన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన జలదంకి మండల పరిసర ప్రాంతాల కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



తెనాలికి తరలిన జనసేన నాయకులు

ప్రజాశక్తి-కావలి

జనసేన పార్టీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెనాలిలో నూతనంగా ప్రారంభించిన పార్టీ కార్యాలయానికి వారి ఆహ్వానం మేరకు కావలి పట్టణ, రూరల్ నాయకులతో కలిసి హాజరయ్యారు. కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్, నాయకులతో కలిసి మనోహర్‌ని శాలువాతో సత్కరించి వారికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ మనోహర్ కావలి నియోజకవర్గంలో జరిగే కార్యక్రమాలు చూస్తున్నానని, చాలా బాగా చేస్తున్నారని కొనియాడారు. కావలిలో రాజకీయ పరిస్థితుల గురించి ముఖ్యంగా టిడిపితో అలయన్స్, వారి సఖ్యత గురించి అడిగి మరీ తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేసే విధంగా ఎలా ముందుకువెళ్లాలనేది దిశానిర్దేశం చేశారని తెలిపారు. నాయకులు తిరుమలశెట్టి సుధీర్, కావలి రూరల్ ఇన్‌ఛార్జి గుడిపల్లి వేంకయ్య, కె.ఎస్.ఎస్. ఉపాధ్యక్షుడు గుండుపల్లి కృష్ణయ్య, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అద్యక్షుడు ఆలా శ్రీనాథ్, వై.మల్లి, మంగళగిరి శ్రీను, 29వ వార్డ్ ప్రెసిడెంట్ జానీ, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు



వైభవంగా జరిగిన దసరా నవరాత్రి ఉత్సవాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని రొంపిదొడ్ల పంచాయతీ పరిధిలో వెలసివున్న భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం శ్రీ మనసా దేవి దేవస్థానంలో వైభవంగా దసరా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. తొమ్మిది రోజులు 9మంది అమ్మవార్ల అలంకారంలో మానసాదేవి భక్తులకు దర్శనమిచ్చింది. నవరాత్రుల్లో చివర రోజైన మంగళవారం అమ్మవారు మానసా దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. భక్తులు అమ్మవారికి పొంగళ్లు, మొక్కులు తీర్చుకున్నారు. విజయదశమి సందర్భంగా ముఖద్వారాలను ప్రారంభించిన చల్లా వంశస్థులు మనసాదేవి దేవస్థానానికి తూర్పు వైపున ముఖద్వారం చల్ల చిన్న వెంకయ్య ఆర్థిక సహాయంతో, ఉత్తర ముఖ ద్వారం చల్లా మాలకొండయ్యల ఆర్థికసాయంతో నిర్మించి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా ప్రారంభించారు. మంగళవారం వేకువజాము నుంచి అమ్మవారికి హోమం, కుంకుమ పూజ, విశేష పూజలు నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. పూజాధి కార్యక్రమాల అనంతరం దేవస్థాన ప్రాంగణంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం మహిళా భక్తులతో జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు భారీగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పల్లకి సేవను భక్తులు నిర్వహించారు. ఈ పల్లకి సేవలో మహిళలు, దేవస్థాన పాలకమండలి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన పాలకమండలి ఛైర్మన్ చల్లా తిరుపతయ్య, యజ్ఞేశ్వర రావు మాట్లాడుతూ మానసా దేవి దర్శనంతో సకల దేవతా మూర్తుల దర్శనం చేసుకున్నట్టేనని, అమ్మ చల్లని దీవెనలు అందరిపై ఉండి ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు వారన్నారు. కార్యక్రమంలో చల్లా వంశస్థులు, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం, జ్వాలాముఖి అమ్మవారి ఆలయాల్లో దేవి శరన్నవ రాత్రి వేడుకల్లో సోమవారం రాత్రి ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలకు విచ్చేసిన ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ఆర్యవైశ్య నాయకులు ఘన స్వాగతం పలికి ఆలయానికి తీసుకెళ్లారు. మహిషాసురమర్ధిని అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్న ఎంఎల్‌ఎ మేకపాటి నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలన ఇలాగే కొనసాగి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్, ఐ వి రమణా రెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.



ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక బస్టాండ్ సెంటర్‌లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించగా పలు రూపాలలో భక్తులకు దర్శనమిచ్చారు. చివరి రోజువేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన చండీ యాగంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎన్నడూ లేనివిధంగా శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించామని, అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తులకు అన్నధాన కార్యక్రమాలు నిర్వహించారు. దసరా సందర్భంగా పలు దేవాలయాలు భక్తులతో కిక్కిరిశాయి.

పజాశక్తి-సంగం : మండల కేంద్రంలోని పెన్నానది ఒడ్డున వెలసియున్న గంగమ్మ తల్లి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా అమ్మవారు మహిషాసుర మర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అమ్మవారి పల్లకీ సేవ వైభవంగా నిర్వహించారు.